తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శుక్రవారం
26 జూలై 2024
పేజీలు : 08
Follow :

# దమారో..దమ్!

# గబ్బులేపుతున్న.. పబ్బులు

అసంఘిక కార్యకలాపాలకు అడ్డాగా పబ్బులు మారుతున్నా యి. పాశ్చాత్య మోజులో పడి యువత తప్పుదారి పడుతుంది. విద్యార్థుల ఆసరాను అవసరంగా చేసుకొని పబ్బుకు వచ్చే యువతి, యువకులకు డ్రగ్స్ ను అలవాటు చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా పబ్బులు నిర్వహించడమే కాకుండా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతు న్నాయి. నగరం నడిబొడ్డున వీఐపీలు నివసించే బంజారా హిల్స్, జూబ్లీహిల్స్ ప్రాంతాలలో పబ్బుల నిర్వాహకులు ధనార్జన ధ్యేయంగా డ్రగ్స్ సంస్కృ తిని ప్రవేశపెడుతున్నారు. నిబంధనల ప్రకారం మైనర్లకు అనుమతి ఇవ్వకూడదన్న నిబంధన లను తుంగలో తొక్కుతూ తమ ఇష్టానుసారం పబ్బును నిర్వహిస్తున్నారు. పబ్బుల నిర్వాహ కులు వేల పాల లేకుండా పబ్బులు నిర్వహిస్తుం డడంతో పబ్బుకు వచ్చే యువతి, యువకుల్లో మధ్య గొడవలు జరుగుతుండడం సాధారణంగా మారింది. కట్టడి చేయాల్సిన పోలీసుల సైతం చూసి చూడనట్టు వ్యవహరించడంతో పబ్బు నిర్వాహకులు తెల్లవారుజామున 5 గంటల వరకు తమ వ్యాపారాన్ని నిర్వహించడమే కాకుండా పబ్బుకు వచ్చేవారికి రహస్యంగా మాదక దవ్వాలను అలవాటు చేస్తున్నారు.

- అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా పబ్బులు..
- జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌లో డ్రగ్స్ దందా
- దాడులు చేస్తున్న తీరు మార్చుకోరా ...?






ఖైరతాబాద్, జూలై 25 (జనం సాక్షి) :
ముఖ్యంగా ఈ పబ్బులకు సెలబ్రిటీలు, సినీ రంగానికి చెందిన ప్రముఖులతో పాటు సాఫ్ట్వేర్ రంగానికి చెందిన ఉద్యోగులు, విద్యార్థులు వీకెండ్ లో పబ్బులకు వెళ్తుండడం సర్వసాధారణం. ఈ క్రమంలోనే పబ్బు నిర్వాహకులు వారికి తెరచాటున డ్రస్సును అలవాటు చేయడమే కాక వారి నుండి భారీగా గానే డబ్బులు గుంజుతున్నట్టు తెలుస్తుంది. ముఖ్యంగా విద్యార్థులకు ఈ డ్రెస్ సంస్కృతి అలవాటు చేస్తుండటం వారి భవిష్యత్తుకు ప్రశ్నార్ధకంగా మారుతుంది. పబ్బులలో నడుస్తున్న అక్రమ దందా వెనక కొంతమంది పోలీసులు ఉన్నట్టు విశ్వసనీయమైన సమాచారం. నార్కోటెక్ అధికారులు, టాక్స్ ఫోర్స్ పోలీసులు దాడి చేసినప్పుడు ఈ విషయం బయటపడ్డాయి. ఇటీవలే పబ్బు విషయంలోనే ఇద్దరు పోలీస్ అధికారులు బదిలీ వేటుకు గురయ్యారు. మరో పోలీస్ అధికారి సస్పెండ్ అయ్యారు. పబ్బులపై సరియైన నియంత్రణ లేకపోవడంతో పబ్బు నిర్వాహకులు తమ ఇష్టానుసారంగా నిర్వహిస్తున్నారు. నార్కోటెక్ అధికారులు మరింత కఠినంగా వ్యవహరించక పోతుంటే పబ్బు నిర్వాహకుల ఆగడాలను కట్టడి చేయొచ్చు. డ్రగ్స్ ఫ్రీ సిటీగా చేయాలంటే పోలీసులతోపాటు, నార్కోటెక్ అధికారులు దాడులు చేస్తూ కఠినంగా వ్యవహరిస్తేనే అదుపులో ఉండొచ్చు నాన్న అభిప్రాయాన్ని పలువురు వ్యక్తం చేస్తున్నారు.

మిగితా 2లో



## రాష్ట్ర బడ్జెట్‌లో విద్యా రంగానికి
# తీవ్ర అన్యాయం

- గత ప్రభుత్వ ఆనవాయితే కొనసాగింపు
- ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్
- యూనివర్సిటీల అభివృద్ధికి నిధులు శూన్యం
- నేడు జిల్లా వ్యాప్తంగా నిరసనలు
- ఎస్.ఎఫ్.ఐ డివిజన్ అధ్యక్షుడు దీపక్ రెడ్డి

2

తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం చేసిందని ఎస్.ఎఫ్.ఐ డివిజన్ అధ్యక్షుడు దీపక్ రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 7.3శాతం ఇది గత ఓటాన్ అకౌంట్ బడ్జెట్లో కేటాయించిన బడ్జెట్ కంటే తక్కువగా గత బడ్జెట్లో విద్యారంగానికి 21.389 కోట్ల రూపాయలు కేటాయించింది ఇది ప్రస్తుతం 21.2092 కోట్లు కేటాయించారు

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో కాలుతో తన్ని చేతితో కొట్టి..
# చేవెళ్ల ట్రాఫిక్ సీఐ వెంకటేశం దౌర్జన్యం

- ఈ సీఐ తీరే వేరు.. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికితే పట్టిపిండడమే ఇతని నైజం
- కొట్టడం ఎందుకు కేసులు పెట్టాలి అంటున్న చేవెళ్ల ప్రజలు
- ప్రభుత్వానికి చెడ్డ పేరు చేస్తున్న ఇలాంటి వారిని వెంటనే సస్పెండ్ చేయాలి



2

## విద్యుత్ స్తంభాల పట్ల
# అప్రమత్తంగా ఉండండి

విద్యుత్తు స్తంభాల సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం
బిజెపి పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం



2

# రంగారెడ్డి జిల్లాకు తీవ్ర అన్యాయం

- జిల్లా ప్రజలు ఆశించిన విధంగా బడ్జెట్ లేదు
- రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహా రెడ్డి



2

# రంగారెడ్డి జిల్లాకు తీవ్ర అన్యాయం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**శంషాబాద్, జూలై 25 (జనంసాక్షి) :**
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో రంగారెడ్డి జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందని. బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, మున్సిపల్ అధ్యక్షులుకొన్న మొల్ల దేవేందర్ ఆధ్వర్యం లో శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని బస్టాండ్ చౌరస్తాలో స్థానిక బిజెపి నాయకులతో కలిసి గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. బొక్క నర్సింహ రెడ్డి మాట్లాడు తు తెలంగాణా రాష్ట్రనికి అత్యధిక నిధులు సమకూర్చిన రంగారెడ్డి జిల్లాకు గుండు సున్నా చూయించడని గాడిద గుడ్డుగా చూపించారని ఎద్దేవా చేశారు. ఈ బడ్జెట్ పూర్తిగా బడుగు బలహీన వర్గాలకు రైతులకు వ్యతిరేకంగా ఉందన్నారు. రాష్ట్రానికి అత్యధిక ఆదాయాన్ని సమకూర్చే రంగారెడ్డి జిల్లాని పట్టించుకోని రేవంత్ సర్కార్. తన సొంత నియోజకవర్గానికి సుమారు గా 4000 కోట్లు కుమ్మరించారు. తెలంగాణ ప్రభుత్వం బడ్జెట్ను ఇష్టానుసారంగా తమకు కావలసిన జిల్లాలకే అత్యధిక ప్రాధాన్యతని ఇచ్చారు. పక్కనే ఉన్న రంగారెడ్డి జిల్లాని విస్మరించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ఊసేత్తని బడ్జెట్. కూరగాయల జోన్ గురించి, స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన రాచ కాలువ(ఫిరంగి నాలా) కోసం నిధులే లెవ్వు . ఫార్మా సిటీని ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ చేస్తామని నిధులు కేటాయించని ప్రభుత్వం. మునిసిపాలిటీలలో డ్రైనేజీ, రోడ్ల వ్యవస్థ అధ్వాన్నంగా



మారింది.రాష్ట్ర బడ్జెట్ ప్రజల ఆశలపై నీళ్లు జల్లింది ప్రజల కనీస వసతుల గురించి ఊసెత్తని కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. ఈ బడ్జెట్ పూర్తిగా అంకెల గారడీల ఉందన్నారు. ఈ బడ్జెట్ లో యువకులను పూర్తిగా మోసం చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలకు బడ్జెట్ కి దిక్కులేదు. రంగారెడ్డి జిల్లాను పూర్తిగా విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వని రాబోయే స్థానిక ఎన్నికలలో రంగారెడ్డి జిల్లా ప్రజలు సమాధానం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు చింతల నందకిషోర్ ,బిజెపి మండల అధ్యక్షులు చిటికెల వెంకటయ్య , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ ప్రేమ్ రాజ్, బుక్కా వేణుగోపాల్, వంశీ యాదవ్, బీజేవైఎం మండల అధ్యక్షులు బుక్క ప్రవీణ్ కుమార్, కిషన్ మోర్చా అధ్యక్షులు మైపాల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రాజిరెడ్డి, రాహుల్, బండి శీను, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# దమారో... దమ్!

**- జిహెచ్ఎంసి అనుమతులే ఉండవు ..**

పబ్బు నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేయడమే కాకుండా తమ వ్యాపారాన్ని నిర్వహించడం వెనుక కొంతమంది జిహెచ్ఎంసి అధికారుల సహకారం ఉన్నట్టు తెలుస్తుంది. జూబ్లీహిల్స్ ప్రాంతాలలో నివాస గృహాలకు అనుమతి తీసుకున్న భవనాలపై వాణిజ్య వ్యాపారాన్ని నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా భవనాల పైన నిబంధనలకు విరుద్ధంగా పెంట్ హౌస్ లను ఏర్పాటు చేసుకొని పబ్బులను నిర్వహిస్తున్నారు. జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా దాదాపు 40 కి పైగా పబ్బులు జూబ్లీ హిల్స్, బంజారాహిల్స్ లో నిర్వహిస్తున్నారంటే అధికారుల సహకారం ఎంత ఉందో ఇట్టే అర్థ మైతుంది. సదరు నిర్వాహకులు జిహెచ్ఎంసి నుంచి టిడిఆర్ కొనుగోలు గాని, ఇతర వాణిజ్య రుసుము కానీ చెల్లించకపోవడంతో జిహెచ్ఎంసి కి భారీగానే గండి పడుతుంది. ఉన్నత అధికారులు విచారణ చేపట్టి అనుమతి లేని కమర్షియల్ పబ్బులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటే జిహెచ్ఎంసి ఖజానాకు పన్ను రూపంలో భారీగానే సమకూరే అవకాశం ఉంది.

**నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు**

**పచ్చి మండలి డిసిపి విజయ్ కుమార్**

పబ్బు నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారం నిర్వహిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని పశ్చిమ మండలి డిసిపి విజయ్ కుమార్ హెచ్చరించారు. పబ్బులలో డ్రగ్స్ వ్యాపారాన్ని విస్తరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పబ్బు నిర్వాహకులు సమయపాలలను పాటించాలని మైనర్లను అనుమతించవద్దని సూచించారు. పబ్బుల పై ఇటీవలే దాడులు చేశామని ఎవరైనా అసంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకొని హెచ్చరించారు.



# కావలి శ్రీనివాస్‌కు మేరుగైన చికిత్స అందజేయండి

**అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్.**

**తాండూరు జూలై 25(జనంసాక్షి)**
కావలి శ్రీనివాస్ కు మెరుగైన చికిత్సలు అందజేయాలని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశించారు. గురువారం హైదరా బాద్ నిమ్స్ ఆసుపత్రిలో తాండూర్ మండలం కరణ్ కోట్ గ్రామా నికి చెందిన బోయ అశోక్ కుమార్ సోదరుడు కావలి శ్రీనివాస్ కోమలో ఉన్న విషయం తెలుసుకొని నిమ్స్ హాస్పిటల్ కు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మరియు తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చేరుకోని బోయ అశోక్ కుమార్ ని పరామర్శిం చారు. ఈ సందర్భంగా మెరుగైన చికిత్సలు అందజే యాలని ఆసుపత్రి వైద్యులకు సూచించారు. త్వరగా కోలుకోవాలని కోరారు.

# రాష్ట్ర బడ్జెట్‌లో విద్యా రంగానికి తీవ్ర అన్యాయం.

**తాండూరు జూలై 25(జనంసాక్షి) :** ఈ నిధులతో ప్రస్తుతం ప్రభుత్వ విద్య ఏమాత్రం అభివృద్ధి కాదని ఎస్ఎఫ్ఐ భావిస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం తమం మేనిఫెస్టోలో పెట్టినట్లు ప్రతి మండలంలో తెలంగాణ మోడల్ ఇంటర్నేషనల్ పాఠశాలలు ఏర్పాటు చేస్తామని చెప్పింది కానీ దాని మూసే ఈ బడ్జెట్ లో లేదు ,యూనివర్సిటీల అభివృద్ధికి రాష్ట్రంలో 500 కోట్లతో ఎలా సాధ్యమవుతుంది వీటిలో ఉస్మానియా మహిళా యూనివర్సిటీ 200 కోట్లు ఫోను 300 కోట్లు ఫలహారం పంచినట్టు పంచారు యూనివర్సిటీ నిర్వహణ మినహా అభివృద్ధికి యూనివర్సిటీలు నోచుకోలేవు ప్రజా ప్రభుత్వం ఎలా ప్రభుత్వ విద్యను అభివృద్ధి చేస్తుందో తెలపాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ డిమాండ్ చేస్తుంది, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మెస్ భవనాలు ఖాళీలు భర్తీ మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ప్రతి యునివర్సిటీ అభివృద్ధికి నిధులు ఇస్తామని చెప్పారు మహిళా యూనివర్సిటీ అభివృద్ధికి కోసం 500 కోట్లు నిధులు నిర్వహణ బాసర ఐఐటి అభివృద్ధి అలాగే ఖమ్మం ఆదిలాబాద్ జిల్లా కేంద్రాలలో నూతన యూనివర్సిటీలో కోసం కాంగ్రెస్ హామీ ఇచ్చింది, యూనివర్సిటీల అభివృద్ధి కోసం 500 కోట్లు మాత్రమే కేటాయించింది చేతులు దులుపుకుంది,మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల ప్రకారం బాసర ఐఐటి లాగా మరో రెండు కేటాయిస్తామని చెప్పి వాటి గురించి కూడా ప్రస్తావన లేదు పాఠశాల విద్యా రంగాలలో ఖాళీల భర్తీ, మధ్యాహ్న భోజనం నిధులు ఏకోపాధ్యాయ పాఠశాలలు ,నూతన భవనాలు ,లైబ్రరీ, మూత్రశాలలు, మౌలిక సదుపాయాల కోసం ఈ నిధులు సరిపోవని ఎస్.ఎఫ్.ఐ.డివిజన్ కమిటీ భావిస్తుంది, ఈ బడ్జెట్లో గత ఆరు సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ మరియు ఫీజు రియంబర్స్మెంట్స్ 7వేల కోట్లకు పైగా పెండింగ్ లో ఉన్నాయి. వాటి విడుదల కోసం నిధులు కేటాయించలేదు కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం ప్రతి సంవత్సరం ఫీజు రీయింబర్స్మెంట్ ఎప్పటికప్పుడు అందజేస్తామని పక్కన ఇచ్చారు.నియోజకవర్గానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల హామీ కూడా ఎలాంటి చర్చ లేదు తక్షణమే బడ్జెట్ను సవరించి విద్యారంగానికి నిధులు పెంచి ప్రభుత్వ విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలని ఎస్ఎఫ్ఐ తాండూర్ డివిజన్ కమిటీ డిమాండ్ చేశారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో కాలుతో తన్ని చేతితో కొట్టి..

**చేవెళ్ల, జూలై 25 (జనంసాక్షి) :**
చేవెళ్ల మండల కేంద్రంలోని ట్రాఫిక్ సీఐ వెంకటేశం డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఒక వ్యక్తిపై కాలుతో తన్ని చేతితో కొట్టి వీరంగం సృష్టించిన చేవెళ్ల ట్రాఫిక్ సీఐ చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సోమవారం నాడు చేవెళ్ల నుండి వారి గ్రామమైన ముడిమ్యాలకు వెళ్తున్న టేకులపల్లి మహేష్ తన మిత్రులతో కలిసి వెళ్తున్న క్రమంలో ప్రభుత్వ కళాశాలకు దగ్గరలో చేవెళ్ల ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. కారు డ్రైవింగ్ చేస్తున్న టేకులపల్లి మహేష్ కు అధికంగా రీడింగ్ రావడం జరిగింది. కారులో నుండి కిందికి దిగు



అని పోలీసులు ఇబ్బంది పెట్టగా క్రిందికి దిగి తోటి మిత్రులతో కలిసి ఎవరైనా రాజకీయ నాయకులకు లేదా తెలిసిన వారికి ఫోన్ చేసి మాట్లాడించే ప్రయత్నంలో రోడ్డు పక్కకు వెళ్లడం వెళ్లారు. దీనినే అలుసుగా తీసుకున్న ట్రాఫిక్ సిఐ వెంకటేశం, కానిస్టేబుల్ జందార్ శీను, హెూంగార్డు కేశవ్ లు వాళ్లు నిలుచున్న దగ్గరికి వెళ్లి రీడింగ్ వచ్చిన మహేష్ ను కాలర్ పట్టుకుని లాగుకుంటూ బూతులు తిట్టుకుంటూ...కాళ్లతో తన్నడం చేతితో కొట్టడం జరిగింది. కానిస్టేబుల్ హెూంగార్డు వాళ్ల మిత్రులు వీడియోలు తీస్తుంటే తిట్టుకుంటూ వాళ్ళ మొబైల్ ఫోన్లను లాక్కోవడం జరిగింది. పోలీస్ వాహనంలో ఇద్దరిని స్టేషన్ కు తరలించారు. చేవెళ్ల ట్రాఫిక్ సీఐ తీరే వేరు ఇతను చేవెళ్ల ప్రాంతంలో ట్రాఫిక్ పైన దృష్టి పెట్టడు, కానీ ఫైన్ లు డ్రంక్ అండ్ డ్రైవ్ లపై ఎక్కువ దృష్టి పెట్టడం ఇతని నైజం, ఇలాంటి డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఎవరైనా బలిసిన వ్యక్తులు దొరికితే పట్టి పిండడమే ఇతనికి అలవాటు, డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారిపై కేసులు పెట్టాలి. వాహనాలు సీజ్ చేయాలి, కానీ ఈ కొట్టడం సరైనది కాదని చేవెళ్ల నియోజకవర్గ ప్రజలు మండిపడు తున్నారు. సీఐ వెంకటేశం కు చేవెళ్ల న్యూస్ రిపోర్టర్ వీడియో పంపి వివరణ కోరగా ఓకే ఓకే అంటూ ఫోన్ కట్ చేయడం జరిగింది. కొద్దిసేపటి తర్వాత స్థానిక చేవెళ్ల రిపోర్టర్లు క్యూ న్యూస్ రిపోర్టర్ కు ఫోన్ చేసి ఆ వీడియో వైరల్ చేయకు అనే ప్రయత్నం గా మాట్లాడడం జరిగింది. ఈ వీడియోపై న్యూస్ ఛానెల్ లైవ్ లో మాట్లాడడం జరిగింది. కాబట్టి అలాగే సోషల్ మీడియా ద్వారా వైరల్ అవ్వడంతో చేవెళ్ల న్యూస్ ప్రతినిధులతో యువజన కాంగ్రెస్ చేవెళ్ల మండల అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ మాట్లాడుతూ...తప్పు చేస్తే జరిమానా విధించి కోర్టుకు అప్పగించాలి. కొట్టడం తన్నడం చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్న ఇలాంటి అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని అన్నారు.

# మెదడు వ్యాపు వ్యాధి నివారణ కోసం తప్పనిసరి టీకాలు వేయించాలి

## డిప్యూటీ డిఎంహెచ్ఓ దామోదర్

**మొయినాబాద్, 25 (జనం సాక్షి):** చిన్న పిల్లలకు మెదడు వ్యాపు వ్యాధి సోకకుండా ప్రభుత్వం ముందస్తుగా టీకాలు వేయించడం జరుగుతుందని జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ఓ దామోదర్ పేర్కొన్నారు. ప్రభుత్వం ద్వారా ఈ నెల 25వ తేదీ నుంచి వచ్చే 15వ తేదీ వరకు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జేఈ వ్యాక్సినేషన్ కార్యక్రమం తెలంగాణ రాష్ట్రంలో ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా గురువారం మండల పరిధిలోని అజీజ్నగర్ జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో జిల్లా డిఎంహెచ్వో పాల్గొని డాక్టర్లతో కలిసి వ్యాక్సినేషన్ ఇంజక్షన్లను విద్యార్థులకు వేస్తూ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముందుగా రంగారెడ్డి, వికారాబాద్, మల్కాజిగిరి, మెడ్చల్, హైదరాబాద్ జిల్లాల్లో ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమంలో ప్రారంభమైందని తెలిపారు. మెదడు వ్యాపు వ్యాధి ప్రస్తుతం వచ్చే అవకాశం ఉందని ప్రభుత్వం ఆలోచించి ఈ జేఈ వాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. మండలంలో అన్ని పాఠశాలల్లో ఈ కార్యక్రమం జరుగుతుందని తేదీల వారిగా ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు ఇంజక్షన్లు



వేస్తారన్నారు. గురువారం ప్రారంభమైందని వచ్చే నెల 15వ తేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలకు మెదడు వ్యాపు వ్యాధి నివారణ కోసం జేఈ టీకా వేయడం జరుగుతుందన్నారు. దీంతో ఎలాంటి అపోహలు ఉండవని సూచించారు. వైద్యులు, సిబ్బంది విద్యార్థుల పట్ల జాగ్రత్తలు వహిస్తు కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్య అధికారి అన్నపూర్ణ, వైద్యులు తారాపాతిమా, ఫిరోస్నోగం, సాయిబాబా, మండల సూపర్వైజర్ సునీతాదేవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరుణ్ గౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యుత్ స్తంభాల పట్ల అప్రమత్తంగా ఉండండి

**తాండూరు జూలై 25(జనంసాక్షి) :** భారీ వర్షాల కారణంగా విద్యుత్ స్తంభాల పట్ల అప్రమత్తంగా ఉండాలని బిజెపి పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం పేర్కొన్నారు. బుధవారం రాత్రి తాండూర్ పట్టణంలోని వార్డ్ నెంబర్ 36 సుభాష్ నగర్ లో కరెంటు పోల్ ప్రక్కన అనుకొని ఉన్న జియో పోల్‌కు కరెంటు సరఫరా అయి ఒక మూగ జీవి మేక షాక్ సర్క్యూట్తో చనిపోవడం జరిగింది. అదే ఒక మనిషికి జరిగి ఉంటే మనిషి ప్రాణనష్టం జరిగేది, అదేవిధంగా ప్రజలు కూడా ఇనుప కరెంటు స్తంభాల దగ్గర చాలా అప్రమతంగా ఉండాలని మనవి చేస్తూ.ఇలాంటివి పునరుద్ధరణ కాకుండా ఉండడానికి బిజెపి పట్టణ శాఖ తరపున విద్యుత్ ఎ.ఈ మరియు మున్సిపల్ కమిషనర్ కి మరియు జియో ఆఫీస్ మేనేజర్ కి మెమొరండం ఇవ్వడం జరిగింది, బాధితునికి పరిహారం కూడా ఇవ్వాలని కోరారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్తు స్తంభాల సమస్యలు పరిష్కరించాలని కోరారు.
ఈ కార్యక్రమంలోప్రధాన కార్యదర్శి కిరణ్ ముదిరాజ్ ,ఉపాధ్యక్షులు దోమ కృష్ణ ,మంతటి రాజు,చిదిరి ప్రకాష్ ,సంగమేశ్వర్ , కోశాధికారి ప్రహ్లాద్ జాదవ్ , కార్యదర్శి బిచ్చప్ప , బూత్ అధ్యక్షులు శివ శరణప్ప, వడే సాయిలు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో ప్రజా ఆమోదయోగ్యమైన బడ్జెట్

### పెద్ద అంబర్పేట్ మున్సిపల్ కౌన్సిలర్ దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం, జూలై 25 ( జనం సాక్షి ) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ 2024-2025 ఆకాంక్షలు, రాష్ట్రాభివృద్ధి, పేదల సంక్షేమాన్ని సమన్వయం చేసుకుని రూపొందించిన బడ్జెట్ గా ఉన్నదని పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కౌన్సిలర్ దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా గురువారం వారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ...వ్యవసాయ రంగానికి 72 వేల కోట్లు కేటాయించి వ్యవసాయ చరిత్రలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం గొప్ప మైలు రాయిగా నిలిచిందని అన్నారు. విద్య, వైద్యం సంక్షేమానికి అధిక నిధులు కేటాయించి ప్రజా సంక్షేమానికి అభివృద్ధికి మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని అన్నారు. హైదరాబాద్ నగర అభివృద్ధికోసం 10 వేల కోట్లు కేటాయించి ప్రపంచ నగరాలకు దీటుగా హైదరాబాద్ నగరాన్ని హైడ్రాగా విస్తరించి పెట్టుబడులకు కేరాఫ్ గా నగరాన్ని తీర్చిదిద్దడం కోసం ముఖ్యమంత్రి చేస్తున్న కృషి ఎనలేనిదని అన్నారు. ఎస్సీ, ఎస్టీ,బీసీ మైనారిటి సంక్షేమం కోసం దాదాపు 30 వేల కోట్లు కేటాయించడం చాలా హర్షణీయమని, సబ్బండ వర్గాలకు అండగా ప్రజా ప్రభుత్వం ఉంటుందని మరోసారి రుజువు అయిందని అన్నారు.

## బోనాల కార్యక్రమానికి హాజరుకావాలని ఆహ్వాన పత్రిక



**తాండూరు జులై 25(జనంసాక్షి)** ఈనెల 28న తాండూరు పట్టణం ఆదర్శనగర్ పాతకుంటలో కొలుదీరన శ్రీ మాత కట్ట మైసమ్మ దేవాలయంలో ఆషాడ మాసం సందర్భంగా ఆదివారం బోనాలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డిని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్ ఆహ్వాన పత్రిక అందజేస్తూ స్వాగతించారు. బోనాల కార్యక్రమానికి హాజరవుతున్నామని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తెలిపారని వెల్లడించారు.ఈ కార్యక్రమంలోకమిటీ చైర్మన్, ఆలయ కమిటీ సభ్యులు కే.వేణుగోపాల్, కే నరసింహులు, అంజయ్య, నాగప్ప, ఆలయ ప్రధాన అర్చకులు జంగం చంద్రకాంత్ స్వామి పాల్గొన్నారు.

## మెదడు వాపు వ్యాధి నివారణకు జేఈ వాక్సినేషన్



**చేవెళ్ల, జూలై 25 (జనంసాక్షి)** మెదడు వాపు వ్యాధి నివారణకు ఒకటి నుంచి 15 సంవత్సరాల విద్యార్థులు వ్యాక్సినేషన్ వేయించుకోవాలని అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ లావణ్య భుజంగ రెడ్డి అన్నారు. గురువారం చేవెళ్ల మండల పరిధిలోని తంగడపల్లి గ్రామంలో ప్రైమరీ స్కూల్ హై స్కూల్ విద్యార్థులకు జేఈ వ్యాక్సినేషన్ టీకా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ... మెదడు వాపు వ్యాధి నివారణకు జేఈ వ్యాక్సినేషన్ ఉపయోగపడుతుందన్నారు. వ్యాక్సిన్‌పై ప్రజలకు ఎలాంటి అపోహ అవసరం లేదన్నారు. ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ప్రభుత్వానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం ఆగస్టు 25 వరకు ప్రతి పాఠశాలలో నిర్వహిస్తారని తెలిపారు. మెదడు వాపు వ్యాధి పందులు, పక్షులు, దోమల ద్వారా పిల్లలకు సోకుతుందని, నివారణకు జేఈ టీకా సమర్ధవంతంగా పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేష్, గోపాల్, ఉపాధ్యాయులు, డాక్టర్ల బృందం ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# కొంగరకలాన్‌లో పర్యటించిన మర్రి నిరంజన్ రెడ్డి





**ఇబ్రహీంపట్నం,జూలై 25(జనం సాక్షి) :** ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని కొంగరకలాన్ లో పర్యటించిన ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి గడిచిన వారం రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ఉన్నటువంటి సమస్యల పరిష్కారం కోసం వర్షాన్ని సైతం లెక్కచేయకుండా అధికారులు సిబ్బందితో కలిసి కొంగరకలాన్ లో పర్యటించిన అనంతరం గ్రామంలో ఇండ్ల మధ్యలో ఉన్న మురికి, చెత్తా, చెదారంను సిబ్బందితో కలిసి తొలగించి శు భ్రపరిచారు. ప్రజలందరూ కూడా పరిసరాల పరిశు భ్రంగా ఉంచుకోవాలని కోరారు.ప్రతి ఒక్కరు కూడా బాధ్యతగా సహకరించాలన్నారు. కొంగరకలాన్ గ్రామంలోని ప్రధాన కూడలిలో చౌరస్తాలలో రోడ్లపై ఉన్న వర్షపు నీటి వలన ప్రజలకు రాకపోకలకు ఇబ్బందికరంగా ఉన్నందున నీటిని తొలగించాలని వాటికి కావాల్సిన మ్యాన్ వాల్స్ ను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. కొంగరకలాన్ గ్రామంలో శిథిలావస్థలో ఉన్న 17 ఇండ్లను గుర్తించి ఇంటి యజమానులకు నోటీసులు అందించారు. పాత ఇళ్ళను త్వరలోనే తొలగిస్తామన్నారు జేసీబీ తొ పూర్తిగా శిథిలావస్థలో ఉన్న ఒక ఇంటిని కూల్చివేశారు, కొంగర కలాన్ లోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించి పాఠశాలలో నిలుస్తున్న వర్షం నీరును తొలగించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను కోరారు, ప్రభుత్వ పాఠశాలలో ఉన్న వాటర్ మరియు టాయిలెట్స్ సమస్యను పరిష్కరించేందుకు అన్ని ఏర్పాట్లను త్వరలో చేపడుతామని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం కొంగరకలాన్ తండాలో పర్యటించి తండాలో అవసరమైన చోట అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మరియు సిసి రోడ్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ బాలకృష్ణ, కౌన్సిలర్లు వనం శ్రీనివాస్, గోపగల్ల మహేందర్, కోల నాగేష్ నాయక్ అధికారులు ఏఈ వీరాంజనేయులు, అభిబా బిల్ కలెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది, గ్రామ పెద్దలు, నాయకులు, తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

# మెదడువాపు నివారణకు జపనీస్ ఎన్సపాలిటీ వ్యాక్సిన్

### పరిసరాల పరిశుభ్రతతోనే మెరుగైన వాతావరణం : 20వ వార్డు కౌన్సిలర్ సంగీత ఠాకూర్



**తాండూరు, జులై 25 (జనంసాక్షి) :** మెదడు వాపు నివారణకు జపనీస్ ఎన్సపాలిటీ వ్యాక్సిన్ వేయించుకోవాలని 20వ వార్డు కౌన్సిలర్ సంగీత ఠాకూర్ పేర్కొన్నారు. గురువారం గాంధీనగర్ వార్డ్ నెంబర్ 20 లో గల ప్రాథమిక పాఠశాల లో మెదడువాపు వ్యాధికి జపనీస్ ఎన్సపాలిటీస వ్యాక్సినేషన్ వేయించారు.ఈ సందర్భంగా 20వ వార్డు కౌన్సిలర్ సంగీత ఠాకూర్ మాట్లాడుతూ వ్యాక్సిన్ 9 నెలల నుంచి 15 ఏళ్ల వయసు గల పిల్లలకు మెదడువాపు రాకుండా జపనీస్ ఎన్సపాలిటీస వ్యాక్సిన్ వేయడం జరుగుతుందన్నారు. ఎలాంటి అపోహలు భయభ్రాంతులకు కాకుండా ఈ వ్యాక్సిన్ అందరు వేయించుకోవాలన్నారు. ఈ వ్యాధి రాకుండా దోమల నుంచి వైరస్ల నుంచి బ్యాక్టీరియా నుంచి మనల్ని మనం కాపాడుకోవాలంటే తప్పనిసరిగా మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం మన ఇంటిని ఎంత శుభ్రంగా ఉంచుకుంటామో మన ఇంటి ముందే కాకుండా మన పరిసర ప్రాంతాలు అన్నిటిని మనము పరిశు భ్రంగాఉంచుకునేటట్లు అందరూ అవగాహన కలిగి ఉండటమే కాకుండా ఇతరులకు కూడా అవగాహన కల్పించి మరియు దోమల నివారణకు దోమతెరలను దోమల నివారణకు కావాల్సిన చర్యలు తీసుకోవాలని అని అందరితో విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ఈ వ్యాధి లక్షణాలు జ్వరం రావడం తలనొప్పి నీరసంగా ఉండడము ఒళ్ళు నొప్పులు కావడం కావున ఇలాంటివి పిల్లలలో మార్పులు కనిపించినప్పుడు వెంటనే డాక్టర్ని సంప్రదించాలి.ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేశ్వరి, ఏఎన్ఎం సిస్టర్ శాంత, నరసమ్మ, ఆశ వర్కర్ సుజాత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగదేవి , మరియు స్కూల్ చైర్మన్ లలిత , టీచర్లు మాధవి, సరిత జగదీశ్వరి,తల్లిదండ్రులు పిల్లలు పాల్గొనడం జరిగింది



## మండల పంచాయతీ అధికారిగా గిరిరాజ్



**శంకర్పల్లి జూలై25(జనంసాక్షి) :** శంకర్పల్లి మండల పంచాయతీ అధికారిగా గిరిరాజ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండల పరిషత్ కార్యాలయం నుంచి బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేసిన ఎంపిఓ గీత బదిలీపై మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలానికి వెళ్లారు.

## కేటీఆర్‌ను కలిసిన వంగ వెంకట్ రెడ్డి



**శామీర్‌పేట్ (జనంసాక్షి) :** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను శామీర్ పేట్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు వంగ వెంకట్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వంగ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. మేడిగడ్డ సందర్శనకు వెళ్లే మార్గంలో శామీర్ పేట్ మండలం అలియాబాద్ చౌరస్తాలోని సిఎంఆర్ కన్వెన్షన్ హాల్లో లంచ్ కి వచ్చిన కేటీఆర్ ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేయడంతో పాటు పుష్పగుచ్ఛమిచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.



## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల నిరుపేదలకు వరం

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మన్నె శంకర్ యాదవ్

**మోమిన్ పేట జూలై 25 (జనం సాక్షి) :** ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు నిరుపేద ప్రజలందరికీ వరం లాంటి వి అని మోమిన్ పేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యాదవ్ పేర్కొన్నారు గురువారం మండల పరిషత్ కార్యాలయంలో 15 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లోని నిరుపేద ప్రజలందరూ కార్పొరేట్ వైద్యం అందించే విధంగా ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ద్వారా నిధులు విడుదల చేసింది అన్నారు ఈ అవకాశాన్ని గ్రామీణ ప్రాంత ప్రజలందరూ ఆర్థిక ఇబ్బందుల గురికాకుండా ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు లబ్ధి దారుల జాబితా: కిష్టయ్య బాల్రెడ్డి గూడ బుచ్చయ్య దేవరంపల్లి నాగమ్మ దేవరంపల్లి నర్సయ్య దేవరంపల్లి నాగమ్మ దేవరంపల్లి మల్లారెడ్డి ఎన్కతల లక్ష్మయ్య ఎన్కతల మాలిబాయి మక్త తాండా తులసిదేవి టేకులపల్లి శ్రీకాంత్ కేసారం మానయ్య మొరంగపల్లి ఎల్లయ్య మేకవనంపల్లి మొహిన్ అమ్రాదికలాన్ ఈశ్వరమ్మ రామ్ నాథ్గుడుపల్లి .రమేష్ కోల్కుంద మొత్తం రూ 5 లక్షల విలువ గల చెక్కులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో నాయకులు మహేందర్ రెడ్డి,సురేందర్,వెంకటయ్య, సంగన్న,ఎజాజ్ పటేల్, ఏరాజ్,రవి,మహేందర్ చారీ,మల్లారెడ్డి, శ్రీనివాస్ మన్మోహన్ గౌడ్ మాజీ ఎంపిటిసి భాస్కర్ బాల్ రెడ్డి మహేందర్ రెడ్డి సామెల్ కృష్ణ,కృష్ణారెడ్డి,,బాబా తదితరులు పాల్గొన్నారు